మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

### జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, అక్టోబర్29 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా న్యాయస్థానంలో శనివారం జాతీయ న్యాయాధికార సేవా సంస్థ న్యూఢిల్లీ, రాష్ట్ర న్యాయ అధికార సేవా సంస్థ ఆదేశాల మేరకు జిల్లా సెషన్స్ జడ్జి పి.లక్ష్మీ శారద ఆధ్వర్యంలో నవంబర్ 12వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, మెదక్ డీఎస్పీ సైదులు, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సెషన్స్ పి. లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్. జితేందర్, జూనియర్ సివిల్ జడ్జి కె. అనిత, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్లు ఎ. సిద్ధయ్య, యు. స్వాతి, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## లబ్దిదారుల ఇంటింటికి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్దిదారులకు చెక్కులు అందిస్తున్న ఎంపిపి

**నిజాంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్, రాంపూర్, నందగోకుల్, నందిగామ, చల్మెడ గ్రామాలకు సంబంధించి 34 కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం రోజున లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు ఇంచార్జ్ తహశీల్దార్ గంగాప్రసాద్ అందజేశారు. అనంతరం కళ్యాణలక్ష్మి చెక్కులు తీసుకున్న లబ్దిదారులతో స్థానిక ఎమ్మెల్యేతో ఫోన్ మాట్లాడించడం జరిగింది. ఆర్ఐ యూ సఫ్, గ్రామ వీఆర్ఏలు అంజయ్య, సత్యం, రాచకొండ నరసయ్య, ఎల్లవ్వ, రాచకొండ సత్యం తదితరులు పాల్గొన్నారు.





కళాశాలలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థుల దృశ్యం

## విద్యార్థుల కళాప్రదర్శన అదుర్స్

### హాజరైన డిఐఇఓ, ఎస్ఐ, ప్రిన్సిపాల్‌లు

**న్యాల్‌కల్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో విద్యను అందుకునేందుకు చేరిన విద్యార్థులను రెండవ సంవత్సరం విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి అతిథులుగా హాజరైన డిఐఇఓ గోపాదరావు, హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్‌లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోని ఉందని గుర్తు చేశారు. క్రమ శిక్షణతో విద్యను అందుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, కుటుంబ, గ్రామ, కళాశాల పేరు ప్రతిష్టలు మారుమ్రోగేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, న్యాల్‌కల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, భాస్కర్, ఆయా కళాశాలల అధ్యాపకులు ముజీబ్, మహేష్, ఐజాక్, సందీప్, గోపాల్, భాగ్య, దయానంద్, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గృహ వెలుగు పండగ



సిలువ వద్ద ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**కొల్చారం, అక్టోబర్29 ప్రభాతవార్త:** ప్రతి ఒక్క కుటుంబంతో పాటు గృహాలలో చీకటి పారద్రోలి వెలుగు నిండాలని చిట్కాల్ పస్టేరేట్ రేవాటి సామ్యూల్, చిట్కాట్ పుణ్యదాస్‌లు అన్నారు. శనివారం కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో గృహ వెలుగు పండగ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా గృహ వెలుగు పండగ కార్యక్రమాన్ని క్రైస్తవ సోదరులు జరుపుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేవాటి సామ్యూల్ చిట్కాల్, పుణ్యదాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో గృహ వెలుగు పండగ అంగరంగ వైభవంగా భక్తులందరూ కలిసి స్త్రీలు, పురుషులు, పిల్లలు సిలువ చెంత చేరినారు. సిలువ చుట్టూ సిలువ చెంత చేరినాడు అనే పాటతో సిలువ చుట్టూ గిరిగి భక్తిశ్రద్ధలతో, సుఖసంతోషాలతో ఘనంగా గృహ వెలుగు పండగును జరుపుతున్నారు. సిలువ చుట్టూ క్యాండిల్స్ వెలిగించారు. సంఘ పెద్దలు, యూత్ పిల్లలు, స్త్రీలు, చిన్న పిల్లలు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో గంభీరమైన పాటలతో దేవుని స్తుతి గానాలతో గంభీరంగా స్తుతించి ఆరాధించి ప్రతి ఒక్క కుటుంబంలో చీకటి పారద్రోలి వెలుగులు నిండాలని సంఘం మొత్తం కలిసి గంభీరంగా చర్చితో స్తుతి ఆరాధన చేశారు. ఈ కార్యక్రమంలో చిట్కాల్ పాస్టరేట్ రేవాటి సామ్యూల్, చిట్కాల్ రెవ కె. పుణ్యదాస్, తాండూర్, రెవ యం. అనిల్ కుమార్, కొన్యాల, యంఆర్ బి. జేమ్స్ రవీందర్, కోనాపూర్, ఎంఆర్ బి. రవిదాస్, దానురా, ఎంఆర్ కె. ప్రవీణ్, గంగారాం చిట్కుల్ పాస్టరేట్‌లో ఉన్న ఆయా గ్రామాల సంఘాల వారు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య 6వ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డివో సిహెచ్ శ్రీనివాస్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య 6వ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా డిఆర్‌డివో సిహెచ్ శ్రీనివాస్‌రావు, జెడిప్పి సీఈఓ ఎల్లయ్య, అదనపు డిఆర్‌డిఓ పి సూర్యారావు లు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. డిఆర్‌డివో సిహెచ్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఉన్నతమైన నాయకత్వ లక్షణాలు కలిగి ప్రతి మహిళా ఒక శక్తిగా ఎదగాలని అన్నారు. జెడ్పి సీఈవో ఎల్లయ్య మాట్లాడుతూ చరిత్రను తిరగరాసే శక్తి మహిళలు కలిగిఉన్నారని అని కొనియాడారు. మహిళలు ఆర్థిక పరంగా అభివృద్ధి చెందితే అది అభివృద్ధి కాదు మన చుట్టూ ఉన్న వారిని ఎంతమందిని ప్రభావితం పరిచి వారందరికీ అభివృద్ధి ఫలాలను పంచగిగినప్పుడే పూర్తి అభివృద్ధి సాధించినట్లు అని వారు తెలిపారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రతి మహిళకు చేరే విధంగా మీ పరిధిని విస్తరించి పనిచేయావాల్సిన బాధ్యత పాలకవర్గ సభ్యులపై ఉందని తెలియాజేశారు. నూతనంగా ఎన్నికకాబడిన పాలకవర్గ సభ్యులు అధ్యక్షులు జ్యోతి, శిరీష ఉపాధ్యక్షురాలు, కార్యదర్శి విక్టోరియా, సహకార్యదర్శి తుక్కమ్మ, కోశాధికారి పద్మకుమారి, మండల సమాఖ్య నుండి వచ్చిన ప్రతినిధులు, డిపిఎంలు, ఏపిఎంలు, సిబిఓ, ఆడిటర్లు, జిల్లా సమాఖ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జహీరాబాద్ తహసీల్దార్‌గా స్వామి

**జహీరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** జహీరాబాద్ తహసీల్దార్‌గా జె స్వామిని నియమించారు. ఇంత వరకు జహీరాబాద్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన నాగేశ్వర్‌రావును ఇక్కడి నుంచి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఉత్తర్వులు జారీ చేశారు. నాగేశ్వర్‌రావును నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలానికి బదిలీ చేయగా, సంగారెడ్డి తహసీల్దాగా సేవలు అందించిన స్వామిని జహీరాబాద్‌కు బదిలీ చేశారు. జహీరాబాద్ తహసీల్దార్‌గా నాగేశ్వర్‌రావురెండు సంవత్సరాలు పాటు విధులు నిర్వహించారు.

# ఫాం ల్యాండ్స్ పేరుతో అటవీ భూముల కబ్జా

**- పనులు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు**
**- గ్రామస్థులు ఫిర్యాదులో తూతూమంత్రంగా తనిఖీలు**



పరిశీలిస్తున్న అటవీ అధికారులు



ఫాం ల్యాండ్స్‌కు రోడ్డు వేస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, అక్టోబర్29 ప్రభాతవార్త:** ఫాం ల్యాండ్స్ పేరిట మండలంలోని అటవీ భూములను దర్జాగా కబ్జా చేస్తుండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కాసులు కురుస్తున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చి నిర్మాణాలు చేపట్టేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుంది. పట్టణీకరణ పెరుగుతుండటంతో ప్రశాంత వాతావరణంలో వారాంతంలో సేద తీర్చుకోవడానికి కొద్ది మొత్తంలో వ్యవసాయ భూములను కొనుగోలు చేసి చెట్లు పెంచడం, సేంద్రీయ వ్యవసాయం పేరుతో ఫాం ల్యాండ్స్ వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు. ఫాం ల్యాండ్స్ వ్యాపారం గ్రామాల్లో మొదలుకొని రోడ్లు లేని గిరిజన తండాలు, అటవీ ప్రాంతాలకు విస్తరించింది. దీనిని అనువుగా చేసుకొని బడా రియల్టర్లు, వ్యాపారవేత్తలు ఫాం ల్యాండ్స్ పేరిట వ్యాపారం చేస్తూ అటవీ, ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేయడం, ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేపడుతున్నారు. అందుకు నిదర్శనం వెల్దుర్తి, శివ్వంపేట మండలాల పరిధిలోని ఫాం ల్యాండ్స్‌ల పేరుతో శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి, వెల్దుర్తి మండలం హస్తాల్‌పూర్ గ్రామాల శివారులోని సుమారు 40 ఎకరాల్లో ఫాం ల్యాండ్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఫాం ల్యాండ్స్‌కు ఆనుకొని రోడ్లు లేకపోవడంతో దర్జాగా అటవీ భూములను కబ్జా చేయడంతో పాటు ఆ భూమిలో నుండి రోడ్లను నిర్మిస్తున్నారు. గత కొద్ది రోజుల నుండి జేసీబీలు, డోజర్లు, ట్రాక్టర్ల సహాయంతో చెట్ల పొదలను తొలగించడం, నిర్మాణ పనులు జరుగుతుండటంతో కొంతాన్‌పల్లి, హస్తాల్‌పూర్ గ్రామ ప్రజలు పెద్దఎత్తున సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి ఆందోళనలు చేపట్టడంతో వెల్దుర్తి డిప్యూటీ రేంజ్ అధికారి రవి కుమార్, హస్తాల్‌పూర్ బీట్ అధికారి కవితలు పనులు జరుగుతున్న స్థలానికి వెళ్లి పనులు చేస్తున్న డోజర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సంబంధిత తెలిపారు. అయినప్పటికీ ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడం, భూమి లేని పేదలను వేధింపులకు గురి చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అటవీ అధికారులు రియల్ వ్యాపారులు పెద్దఎత్తున కబ్జాలకు పాల్పడినప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. తక్షణమే పూర్తి విచారణ చేపట్టి కబ్జాకు గురైన అటవీ భూమిని స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సంగారెడ్డి జిల్లాలో తహసిల్దార్‌ల బదిలీలు

### నాటి వార్త .. నేడు నిజం



వార్త

సంగారెడ్డిలో తహసిల్దార్ల బదిలీలకు రంగం సిద్ధం!

వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం

**సంగారెడ్డి మున్సిపాలిటి అక్టోబరు 27,ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా లోని తహసిల్దార్‌ను బదిలీ చేస్తూ శనివారం జిల్లా కలెక్టర్ ఏ.శరత్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని అధిక సంఖ్యలో తహసిల్దార్‌లు బదిలీ అయ్యారు. తహసిల్దార్‌ల బదిలీలకు సంబందించి వార్త దినపత్రికలో ఈనెల 14న సంగారెడ్డిజిల్లాలో తహసిల్దార్‌ల బదిలీలకు రంగం సిద్దం అంటూ, శీర్షిక ప్రచురితమైన విషయం తెలిసిందే. నాడు వార్త దినపత్రికలో పేర్కొన్న ట్లుగానే జిల్లాలో భారీ సంఖ్యలో బదిలీలు జరిగాయి. వివిధ ఆరోపణలు ఎదుర్కొన్నవారు, విధినిర్వహణలో అలసత్వం వహించిన వారు ఉన్నారు. సంగారెడ్డి తహసిల్దార్ స్వామీ జహీరాబాద్‌కు, సదాసివపేటకు కళ్యాణ చక్రవర్తి, ముని పల్లికి శివకుమార్, పటా న్‌చెరువు తహసిల్దార్ మహిపాల్‌రెడ్డిని, కలెక్టరేట్ ఏఓగా బదిలీ చేశారు. పటాన్ చెరువుకు పరమేశ్వర్,విజయ్ సంగారెడ్డి తహసిల్దా ర్‌గా బదిలీ చేశారు. కొండాపూర్ తహసిల్దార్‌గా ఆశజ్యోతి, మనూర్ తహసిల్దార్‌గా తారాసింగ్, నారాయణఖేడ్ తహసిల్దార్‌గా మురళీ ధర్, రాయికోడ్ తహసిల్దార్‌గా ప్రభులు, న్యాల్‌కల్ తహసిల్దార్‌గా పనిచేస్తూ, అవినీతి ఆరోపణలతో బదిలీ అయిన శభానాబీని అం దోల్, జోగిపేట అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. దశరథ్‌సిం గ్‌ను జిన్నారం తహసిల్దార్‌గా బదిలీ చేశారు. తహసిల్దార్ రమాదే విని కలెక్టరేట్‌లోని డిసెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. మరి కొంత మంది అధికారులను వివిధ ప్రభుత్వ రెవన్యూ విభాగాలకు బదిలీ చేశారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**జిల్లాలో 283 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**జిల్లా అదనపు కలెక్టర్ రమేష్**



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కొల్చారం, అక్టోబర్29 ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. శనివారం కొల్చారం మండల పరిధిలోని సంగాయిపేట, ఎనగండ్ల గ్రామాల్లో మంజీరా రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ డీఎస్‌వో శ్రీనివాస్, మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కొల్చారం జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్, ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, సర్పంచులు పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, దమ్మన్నగారి వీరారెడ్డిలతో కలిసి ముందుగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ధాన్యాన్ని తూకం వేసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్‌ను సంఘం చైర్మన్ జితేందర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్, డీఎస్‌వో శ్రీనివాస్‌లు మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 283 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం రానుందని, 154 రైస్‌మిల్లులకు ధాన్యాన్ని తరలించనున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సహకరించాలని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కొల్చారం జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్, ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, సర్పంచులు పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, దమ్మన్నగారి వీరారెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డిలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంట్, ఎరువులు, విత్తనాలు, సాగునీరు అందిస్తున్నారని, దీంతో పంటలు పుష్కలంగా పండుతున్నాయన్నారు. గత యాసంగిలో కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు ఇబ్బందులకు గురి చేసిన రాష్ట్ర ప్రభుత్వం కొని గోదాముల్లో భద్రపరిచిందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసుకున్నామని, ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంచుకుంటున్నామని, కాళేశ్వరం నీళ్లతో చెరువులు నింపుకుంటున్నామన్నారు. జిల్లాలో పీఏసీఎస్, ఐకేపీ, మార్కెటింగ్, రైతు ఉత్పత్తి సంఘాల ఆధ్వర్యంలో 283 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ధాన్యపు గింజనే కొనుగోలు చేస్తామని, రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా నేరుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. సంయమనం పాటించాలని, సకాలంలో డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షులు సంతోష్‌రావు, తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, రిటైర్డ్ తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, మత్యంగారి వెంకట్‌రెడ్డి, సంబ కుమార్, సంగమేశ్వర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ యువత విభాగం అధ్యక్షులు దర్జి రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పాలనతోనే అభివృద్ధి సాధ్యం

### మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ



ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పాలనతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, అందోల్ నియోజకవర్గంలో సింగూర్ జలాలు, జేఎన్టీయూ కాలేజ్, వాట్‌పల్లి మార్కెట్‌యార్డ్ తోపాటు మరెన్నో అభివృద్ధి పనులు జరిగాయని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. శనివారం నాడు రేగోడ్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందన్నారు. ఇళ్లస్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఎన్నో అభివృద్ధిపనులు చేశామన్నారు. మళ్లీకూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన తెలిపారు. వచ్చే నెల 3న నియోజకవర్గంలో రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రకు కార్యకర్తలు, నాయకులు ఒక సైనికుడిలా అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరోజన, వైస్ ఎంపీపీ వినీల, జెడ్పిటీసీ యాదగిరి, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబర్ రావ్, కో-ఆప్షన్ సభ్యులు చోటు బాయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, డైరెక్టర్ బాలకృష్ణరెడ్డి, నాయకులు కల్లేటి శ్రీధర్ గుప్త, చిదిరే కృష్ణ, సంఘీ లింగం తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

**టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిందం రాజ్‌కుమార్**



ఉప ఎన్నికలలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**రాయపోల్,అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మునుగోడులో టీఆర్ఎస్ పార్టీకి ఎదురు లేదని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిందం రాజ్‌కుమార్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా శనివారం మర్రిగూడెం మండలంలోని రాంరెడ్డిపల్లి, తాండర్‌పల్లి, లంకలపల్లి, చందూర్ గ్రామాలలో టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు అకాంక్షిస్తూ రాజ్‌కుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కేసిఆర్ రాష్ట్ర ప్రజల కోసం కేసిఆర్ కిట్, పోషణ అభియాన్, ఉచిత మధ్యాహ్న భోజనం, రైతు బంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పాటు కేజీ టు పిజి వరకు విద్యార్థులకు విద్యను అందించిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని అన్నారు.ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత మన సిఎం కేసిఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో మునుగోడు ప్రాంతం వెనకబడిందని స్వరాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కేసిఆర్ ప్రత్యేక దృష్టితో మునుగోడు అభివృద్దిలో నడిపిస్తుంటే దీన్ని ఓర్వలేని కాంగ్రెస్, బిజెపి నాయకులు నేడు అభివృద్ధికి మోకాలడ్డు పెట్టుతూ స్వలాభం కోసం రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత ఎండ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలు ఏనాడూ తెలంగాణ ప్రాంత ప్రజలను వారి కష్టాలను ఏ మాత్రం పట్టించుకోలేదని అలాంటిది అప్పుడు లేని తెలంగాణ ప్రజల మీద ప్రేమ ఇప్పుడెల వస్తుందన్నారు.అంతేకాకుండా నేడు డిల్లీలో కూర్చొని మాట్లాడే బిజెపి నాయకులకు రాంరెడ్డిపల్లి, తానేదర్‌పల్లి గ్రామాల ప్రజల కష్టసుఖాలు ఎలా తెలుస్తాయని ఆలోచించాలన్నారు. నేడు దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అత్యంత అద్బుతమైన ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.నేడు సిఎం కేసిఆర్ రైతుల కోసం, వారి ప్రాణాలు కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టి రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన కరెంట్ ఇచ్చి రైతుల గుండెల్లో నిలిచడని అన్నారు.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీళ్లు అందించి ఆడపడచులు బిందెలతో రోడ్లపైకి వచ్చే దుస్థితిని తొలగించారని అన్నారు.ఇక బిజెపి వాళ్ల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకంలో తమ వాటా ఉందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బిజెపి వాళ్ల నేడు ఏం మాట్లాడిన అవన్నీ అబద్దపు బూటకపు ప్రచారలేనని ఎద్దేవా చేశారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వాలను ప్రధాని మోడి, కేంద్ర మంత్రి అమిత్ షాలు కూలదోసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే లను 100 కోట్లు పెట్టి కొనాలనే ప్రయత్నాన్ని నిఖార్సైన తెలంగాణ బిడ్డలు తిప్పికొట్టారని అన్నారు.దేశ వ్యాప్తంగా సిఎం కేసిఆర్‌కు లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఈ కుట్రలకు తెరలేపారని అన్నారు. వారి కుట్రలు తెలంగాణలో సాగవని హెచ్చరించారు. అమ్ముడుపోయి మునుగోడు ఎన్నిక తెచ్చిన రాజగోపాల్‌రెడ్డిలా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అమ్ముడు పోరని ఆయన అన్నారు. ఆంధ్ర పాలకులను తరిమికొట్టిన తెలంగాణ ప్రజలు బిజెపిని బొంద పెట్టడం ఖాయమన్నారు. ఆయనతో పాటు గాజులపల్లి సర్పంచ్ శ్రీనివాస్ నాయకులు మోహన్‌రావు, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన కుటుంబ సభ్యులు

### -ఒకే కుటుంబంలో ఆరుగురికి గాయాలు

**జహీరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని తుల్జాపూర్‌కు వెళుతున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రయాణీకులు గాయపడ్డ సంఘటన శనివారం మధ్యాహ్నం గంటల ప్రాంతంలో పట్టణ శివారులోని పస్తాపూర్ ఫ్లైఓవర్ వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. హైద్రాబాద్‌లోని టోలి చౌకి నుంచి తుల్జాపూర్‌కు తుల్జా భవాని మాతను దర్శించుకునేందుకు వెళుతున్న టవేరా (ఏపి 13ఎన్ 8999) వాహనం అజాగ్రత్తగా, అతివేగంగా వెళుతున్న క్రమంలో పస్తాపూర్ వద్ద ఎడమ వైపు రేలింగ్‌ను ఢీకొని కుడి వైపు మరో మారు ఢీకొంది. ప్రమాదంలో టవేరా వాహనంలో ప్రయాణిస్తున్న విపిన్ సింగ్ (21), నేహా (20), శివాని (14), విజిత (45), యశ్వజీత్ (50), రాణి (12)లకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పట్టణ సిఐ తోట భూపతి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి క్షతగాత్రులను జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన చికిత్స కోసం క్షతగాత్రులను హైద్రాబాద్‌కు తరలించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ జాబితకోసం అవగాహన కార్యక్రమం

**మునిపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** త్వరలో రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నిక నిర్వహించనున్న సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుల ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైనందున ఆయా జిల్లాలలో నివాసం ఉంటూ మునిపల్లి మండలంలో పనిచేసే ఉపాధ్యాయులకు పిఆర్‌టియూ మునిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో వారికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, అందుకు సంబంధించిన ఫారాలను మండలంలోని ఉపాధ్యాయులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రకియ నవంబర్ 7తో ముగుస్తుందని ఆలోపు అర్హతగల ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోవాలని ఓటరు నమోదు చేసుకోవడంలో ఏదైన సమస్యఉంటే తమకు సంప్రదించాలని కోరారు. గతంలో చాలా సంవత్సరాలుగా ఈ నియోజకవర్గం నుండి పిఆర్‌టియు అభ్యర్థులు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారని ఈ సారి కూడా పిఆర్‌టియూ సంఘం తరుపున మాండేట్ పొందిన గుర్రం చెన్నకేషవరెడ్డి విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హైస్కూళ్లో పనిచేసే టీచర్లు, నల్సార్, ఐఎస్‌బి, నిఫ్ట్, ట్రిపుల్‌ఐటీ, గురుకులాలు, మాడెల్‌స్కూళ్లు, కేజీబీవీలు, నవోదయ, కేంద్రీయ విద్యాలయాల్లోని టీచర్లు, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీ అధ్యపకులు ఓటు నమోదు చేసుకోవచ్చు. గతంలో ఓటుహక్కు ఉన్నాకూడా ఈసారి కొత్తగా అంతా నమోదుచేసుకోవాల్సి ఉంటుందన్నారు. శనివారం నాడు మునిపల్లి మండలంలోని పలు ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల, మోడల్‌స్కూల్‌లతో పాటు పలు ఉన్నత పాఠశాలలను సందర్శించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు, రాజేశ్వర్, వీరన్న, మండల అసోసియేట్ అధ్యక్షులు సిద్దేశ్వర్, ఇతర నాయకులు శ్రీకాంత్, సిద్దారెడ్డి, సత్యనారాయణ, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలి



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, అక్టోబర్ 29 ప్రభాతవార్త : విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ కనబర్చి, ఉన్నత శిఖరాలను అందుకోవాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ విద్యార్థులకు తెలిపారు. సీతాఫల్‌మండిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీని జరిపారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన విద్య ప్రభుత్వ కళాశాలలో బోధించడం జరుగుతోందని, ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ముఖ్యంగా సీతాఫల్ మండి డివిజన్‌లోని సీతాఫల్‌మండిలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత, జూనియర్, డిగ్రీ కాలేజీలు ఉన్నాయని, విద్యార్థులు విద్యను పూర్తి చేసుకున్న తరువాత ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సెట్విన్ కూడా ఇక్కడే ఉందన్నారు. విద్యార్థులతో పాటు కార్పొరేటర్ సామలహేమ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సెట్విన్‌లో 1200 మంది విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీఈ జాయింట్ డైరెక్టర్ రాజేందర్, యాదగిరి, సెట్విన్ ఎండీ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ చామచంద్రంలు పాల్గొన్నారు.

## రసరమ్యం రాగరంజితం 'శ్రీకృష్ణరాయబారము' పౌరాణిక పద్యనాటకం



శ్రీకృష్ణరాయబారము పౌరాణిక పద్యనాటకం నటులను సత్కరించిన విశ్వేశ్వరరావు, గోపాలకృష్ణమూర్తి

నాంపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త : అలకాపురి శ్రీసాయినాథుని 26వ బ్రహ్మోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీ చోడేశ్వర నాట్యకళామండలి వారి సమర్పణ, మల్లాది శ్రీసాయిహరీష్ నిర్వహణలో తిరుపతి వెంకట కవులు రచనలో కృష్ణుడుగా సిహెచ్.శూలపాణి, దుర్యోధనుడుగా బాలనాగేశ్వరరావు, కర్ణుడుగా మల్లాది వెంకటరమణ, విదురుడుగా పి.కోటేశ్వర రావు, ధృతరాష్ట్రుడుగా వివిఎల్.నర్సింగరావు, గాంధారిగా పి.సావిత్రి, భీష్ముడుగా శ్రీనివాసరావు, ద్రోణుడుగా ఎం.రాంమోహన్‌రావు, అశ్వద్ధామగా బి.నారా యణస్వామి, వికర్ణుడుగా వెంకటేష్‌లు ప్రదాన పాత్రల్లో అద్భుతంగా నటించిన శ్రీకృష్ణ రాయ బారము పౌరాణిక పద్యనాటకము రసరమ్యం, రాగరంజితంగా ప్రదర్శింపబడి విచ్చేసిన అశేష ప్రేక్షకులను రంజింపజేసింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన డా. విశ్వేశ్వరరావు, గోపాల కృష్ణ మూర్తి, వి.వీరేందర్, డి.మురళి, జయంత్ తదితరులు శ్రీకృష్ణరాయబారము పౌరాణిక పద్య నాటకంలో నటించిన కళాకారులందరినీ ఘనంగా సత్కరించి మాట్లాడుతూ అలనాటి మన అద్భుత కళ నాటకరంగాన్ని, కళాకారులను ఆదరించి ఇతోధికంగా ప్రోత్సహించాలని, ఇలాంటి ఆధ్యాత్మిక కళాసంపదను భావిత రాలకు తెలియజెప్పి, అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : గజ్జల యోగానంద్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 29, ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జ్ గజ్జల యోగానంద్ పిలుపునిచ్చారు. జివై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ సహకారంతో ఆదివారం ఉదయం 9:30గంటల నుండి మధ్యాహ్నం 12:30గంటల వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పోచమ్మ ఆలయం దగ్గర, ప్రగతినగర్, కూకట్‌పల్లి 2లలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జివై ఫౌండర్, ట్రస్టీ, జనరల్ పిజీషియన్ కంటి పరీక్ష సంబంధిత సమస్యలకు ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ నిపుణులైన అనుభవం గల స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో రక్తంలో షుగరు, బీపీ, గుండెకు సంబంధించిన ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య శిబిరం నందే గుండె వ్యాధులను నిర్ధారించడం జరుగుతుందన్నారు. పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరం నందు పేదలకు ఏదైనా వైద్యం కానీ తక్షణ వైద్య సహాయం అవసరమైన వారికి అందిస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు



రామారావునగర్‌లో నాగుల చవితి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న భక్తులు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 29, ప్రభాతవార్త : రామారావునగర్‌లోని శ్రీవిఘ్నేశ్వర శివ పార్వతుల ప్రసన్నాంజనేయ నవగ్రహ నాగదేవత దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు బారులు తీరారు. జాతకంలో దోశాలు పోవాలని, పెళ్ళి కావాలని, సంతానం లేని వారు సంతానం కలుగుతుందని, నమ్మకంతో నాగదేవత పుట్ట వద్ద పండ్లు, పాలు, కోడిగుడ్లతో, నైవేద్యాలు సమర్పించారు. మహిళలు, చిన్నారులు, మగవాళ్ళు నాగపుట్టల వద్ద పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ నాగుల సత్యం, అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పి శివయ్య, కోశాదికారి సాంబశివ, సలహాదారులు ఆవుల సంజీవ, సభ్యులు సుదర్శన్‌రెడ్డి, భిక్షపతి, బాలరాజు, కృష్ణయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు డ్రోన్ సర్వే శ్రీకారం చుట్టేందుకు ఏర్పాట్లు సిద్ధం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ బోర్డు అధికారులు

కంటోన్మెంట్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో స్వమిత్వ పథకం అమలు చేసేందుకు శ్రీకారం చుడుతున్నామని కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్లు గోపాలక్రిష్ణ దాస్, ఉమా శంకర్‌లు, స్పెషల్ ఆఫీసర్ పరశరామ్‌లు తెలిపారు. శనివారం కంటోన్మెంట్ బోర్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో టాక్స్ డిజిటలైజేషన్ సర్వే ఈ నెల 31 నుంచి సర్వే కార్యక్రమాని చేపడుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డ్రోన్ సర్వే గత జూలై, ఆగస్టులో నిర్వహించడం జరిగిందన్నారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న 46 వేల ఇండ్లను సర్వే చేసేందుకు శ్రీకారం చుట్టనున్నట్లు వారు తెలిపారు. యజమాని పేరు, ఇంటి నెంబర్, బిల్డింగ్ అనుమతి, బోర్డు అనుమతితో ఎన్ని ఫ్లోర్లు, అనుమతి లేకుండా ఎన్ని ఫ్లోర్లు ఉన్నాయని ఈ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గరుడ లిజిక్స్ సాఫ్ట్ టెక్ కంపెనీ సహకారంతో ఈ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఇంటి యజమానులు ప్రతి ఏటా ఆస్థి పన్ను చెల్లిస్తున్నారా లేదా అటు వంటి వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెల రోజుల్లో స్వమిత్వ కార్డుల ప్రక్రియ వేగవంతం చేసేందుకు ఆయా ప్రాంతాల్లోని కాలనీ ప్రతినిధులు, ఇంటి యజమానులు బోర్డు సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు టాక్స్ సూపరిండెంట్ అక్తర్ అలీ, టాక్స్ అధికారులు వెంకటరమణ, అనీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్ విజయవంతంపై సమావేశం

### సెషన్స్‌జడ్జి పాపిరెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న సెషన్స్‌జడ్జి పాపిరెడ్డి, కుశ, దుర్గాప్రసాద్, రాధిక జైశ్వాల్ తదితరులు

నాంపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త : మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్ జడ్జి పాపిరెడ్డి నవంబరు 12న జరుగబోయే జాతీయ లోక్‌అదాలత్ విజయవంతం చేయాలని సూచిస్తూ మనోరంజన్ కోర్టు కాంప్లెక్స్ జ్యుడిషియల్ ఆఫీసర్లు, న్యాయవాదులు, రిప్రెజెంటేటివ్స్ ఆఫ్ బ్యాంక్ అఫీషియల్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ వారితో సమావేశం నిర్వహించి ప్రతీఒక్కరూ తమవంతు కృషిచేయాలని కోరారు. బ్యాంక్ అఫీషియల్స్‌కి, సంబంధిత పార్టీలకు నోటీసులు జారీచేసి అధికసంఖ్యలో ఎన్.ఐ యాక్టు/ చెక్‌బౌన్స్ కేసులను ఈ లోక్‌అదాలత్‌లో పూర్తయ్యేలా చూడాలన్నారు. అంతేకాకుండా అధికసంఖ్యలో కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మాట్రిమోనియల్ (కుటుంబ తగాదాలు) కేసులను రాజీకుదిర్చేలా చూడాలని సూచించారు. అలాగే వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కుశ, చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దుర్గాప్రసాద్, మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్‌లు అక్కడ వచ్చిన వారికున్న సమస్యలకు పరిష్కారాలు తెలియజేశారు. సత్వర న్యాయానికి, కేసుల పరిష్కారానికి లోక్‌అదాలత్ చాలా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మనోరంజన్ కోర్టు కాంప్లెక్స్ జ్యుడిషియల్ ఆఫీసర్లు, బ్యాంక్ ఆఫీషియల్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ వారు పాల్గొన్నారు.

## గంటలో వస్తానని వెళ్లిన యువకుడు అదృశ్యం

సికింద్రాబాద్, అక్టోబర్ 29 ప్రభాతవార్త : అరగంటలో వస్తానని వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వారాసిగూడ బ్రాహ్మణబస్తీకి చెందిన బండిరెడ్డి శ్రీధర్ కుమారుడు ప్రభుతేజ్ (26) శుక్రవారం సాయంత్రం సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి అరగంటలో వస్తానని అమ్మతో చెప్పి బయటికి వెళ్లాడు. ఎంతకు తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులను, స్నేహితుల, తెలిసినవారివద్ద ఆరాతీశారు. ఎంతకూ ప్రయోజనం లేకపోవడంతో శనివారం చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కళ్యాణలక్ష్మీ చెక్కును అందజేస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి

నిజాంపేట్, అక్టోబర్29 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అర్హులైన 11మంది లబ్ధిదారులకు శనివారం మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అందులో భాగంగానే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలతో పేదల పెన్నిదిగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కమిషనర్ వంశీకృష్ణ, కార్పొరేటర్లు కాసాని సుధాకర్ ముదిరాజ్, గాజుల సుజాత, కో-ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్, ఏనుగుల అభిషేక్‌రెడ్డి, చంద్రగిరి జ్యోతి, టీఆర్ఎస్ నాయకులు ఎన్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



ప్రారంభోత్సవ కార్యక్రమంలో పూజ చేస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్

నిజాంపేట్, అక్టోబర్29 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వడివిజన్ పరిధి రెడ్డి ఎవె న్యూ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 100కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను శని వారం డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో కమిషనర్ వంశీకృష్ణ, ఎలక్ట్రికల్ ఏఈ రాకేష్, మున్సిపల్ ఏఈ ప్రసన్న, డీఈ దాసయ్య, కార్పొరేటర్ ప్రణయధన్‌రాజ్, ఏనుగుల అభిషేక్‌రెడ్డి, సంతోష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వచ్చే సంవత్సరం నుంచి సదర్ ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహిస్తుంది




సదర్ మేళాలో పాల్గొన్న జిజిఎఫ్‌వై చైర్మన్,టిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్,నాంపల్లి టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: వచ్చే సంవత్సరం నుంచి నగరంలో సదర్ ఉత్సవాలను ప్రభుత్వమే నిర్వహిస్తుందని మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ ప్రకటించడం సంతోషదాయకమైన విషయమని గడ్డంగంగాధర్ ఫౌండేషన్ చైర్మన్,టిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్,నాంపల్లి నియోజకవర్గంటిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌లు అన్నారు.నగరంలో జరిగిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ యాదవ సమాజం గర్వించదగిన విషయమన్నారు.యాదవ కులస్థులకు ఎంతో శుభపరిణామన్నారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వీనులవిందుగా 'ప్రతీరాత్రి వసంతరాత్రి' సినీసంగీత విభావరి

రవీంద్రభారతి, అక్టోబరు 29 ప్రభాతవార్త : అమరగాయకులు ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం గాత్రం, పాడిన పాటలు అజరామరమని, ప్రతీ ఇంటా వారి పాటలు మారుమ్రోగుతూనే ఉంటాయని, తరతరాలు గుర్తుంచుకొని తమ హృదయాల్లో పదిలపరచుకొంటారని తెలంగాణ శాసనసభ తొలి సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, నివేదిక ఆర్ట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత గాయకుడు ఘంటసాల శతజయంతిని పురస్కరించుకొని ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంలు పాడిన ఆణిముత్యాల్లాంటి పాటలను వర్ధమాన గాయకులు పి.సుభాష్, ఆమని, కళ్యాణి, బాలకామేశ్వరరావు, శ్రీనివాస్, అఖిల, రాజన్ తదితరులు ప్రముఖ ప్రతీరాత్రి వసంతరాత్రి శీర్షికన సినీసంగీత విభావరిలో ఆలపించి ఆహుతులకు వీనులవిందు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్.మధుసూదనాచారి, విశిష్ట అతిథులు డొక్కా మాణిక్యవరప్రసాద్, కలిసి అద్భుతంగా పాటలు పాడి వినిపించిన గాయకులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## గాయకుడు సి.సుదర్శన్‌కు అభినందన సత్కారం

చిక్కడపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త: శ్రీసాయి లలిత మ్యూజిక్ అకాడమి అధినేత్రి, ప్రముఖ గాయనీ లలితా రావు, డాక్టర్ టి.వి.రావు ఆధ్వర్యంలో 'ప్రముఖ గాయకుడు సి.సుదర్శన్‌కు అభినందన సత్కార కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ముఖ్యఅతిథిగా 'స్వరకిన్నెర' శారదావరపుత్ర చింతలపూడి త్రినాథరావు, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి హాజరై సుదర్శన్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు

## హై స్కూల్లో విద్యార్థుల లీడ్ కాన్ఫరెన్స్



లీడ్ కాన్ఫరెన్స్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

జీడిమెట్ల, అక్టోబర్ 29 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అపురూపకాలనీ టీవీఆర్ మోడల్ హై స్కూల్లో శనివారం స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌కేజి నుంచి రెండవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన లీడ్ కాన్ఫరెన్స్ సిస్టం బోధనా విధానంతో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీవీఆర్ విద్యా సంస్థల చైర్మన్ కోటిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి వారికి చక్కటి బోధనా విధానాన్ని అందిస్తున్నారని కొనియాడారు.

## మెట్టుగూడ దూద్ బావి ఘటన బాధితులకు అండగా బిజెపి : మేకల సారంగపాణి



మెట్టుగూడ దూద్ బావి ఘటన బాధితులను పరామర్శిస్తున్న మేకల సారంగపాణి

మెట్టుగూడ, అక్టోబర్ 29 ప్రభాతవార్త: మెట్టుగూడ దూద్ బావి వద్ద ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన బాదితులకు అండగా బీజేపీ ఉంటుందని సికింద్రాబాద్ మంహాకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి హామి నిచ్చారు. ఈ మేరకు ఆయన ఘటన బాధిత కుటుంబాలను బిజెపీ నాయకులతో కలసి పరమార్శించారు. వారితో మాట్లాడి కేంద్రప్రభుత్వం ద్వార ఆదుకుంటామని బాదితులకు బరోసానిచ్చారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సమస్యను ఇప్పటికే తీసుకెళ్లడం జరిగిందని ఆయన ఈ ప్రాంతానికి వచ్చి బాదితులకు అండగా ఉంటారని వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.ఎం ప్రభుగుప్తా, శ్రీధర్, హనుమాన్లు, శ్రీనాథ్, మంజుల, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, సరిత, నరసింహా, కుమార్, కృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ దేవాలయంలో అన్నకోటి



లక్ష్మీనారాయణ దేవాలయంలో జరిగిన అన్న కోటి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎన్‌డిఎమ్ఏ ఉపాధ్యక్షులు మర్రి

బేగంపేట అక్టోబరు 29,ప్రభాతవార్త : రాంగోపాల్‌పేట డివిజన్ లక్ష్మీ నారాయణ దేవాలయంలో శనివారం నిర్వహించిన అన్న కోటి కార్యక్రమం లో మాజీ ఎన్‌డిఎమ్ ఏ ఉపాధ్యక్షులు మర్రి శశిధరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్స్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్, రాంగోపాల్‌పేట డివిజన్ అధ్యక్షులు దయానందరావు, దేవాలయ ఛైర్మన్ గుమ్మెడెల్లి శ్రీనివాస్, రవి, వివేష్, చంద్రపాల్‌రెడ్డి, వేదప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జానపద నృత్య ప్రదర్శనలో మేడ్చల్ మల్కాజగిరి జిల్లాకు ప్రథమ బహుమతి




సర్టిఫికెట్స్‌తో విద్యార్థులు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 29, ప్రభాతవార్త : స్కిట్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి జానపద నృత్య ప్రదర్శనలో అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా మేడ్చల్ మల్కాజగిరి జిల్లాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర ఎస్సీ ఈ ఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శనివారం సర్టిఫికెట్స్, క్యాష్ ప్రైజ్‌ను అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లమ్మబండ విద్యార్థులను ఉపాధ్యాయుల బృందాన్ని మేడ్చల్ మల్కాజగిరి జిల్లా విద్యాధికారి విజయలక్ష్మీ అభినందించారు.

## అడిక్‌మెట్ డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యేముఠాగోపాల్



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త: అడిక్‌మెట్ డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అడిక్‌మెట్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్‌బస్తీలో సాధారణ బడ్జెట్ నుంచి మంజూరైన రూ.15లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డీఈ సన్నీ, ఏఈ విశేష్, టిఆర్ఎస్ యువనేత ముఠాజయసింహ, టిఆర్ఎస్ నేతలు కొండపల్లి మాధవ్, శ్యామ్‌సుందర్, అస్లామ్,ప్రసన్న, గురుదీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహించారు.

## కూరగాయలలో అన్ని రకాల పోషకాలుంటాయి

### ఎస్ఎంపి ఉన్నత పాఠశాల ఛైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి



ఎస్ఎంపి పాఠశాలలో కూరగాయల మార్కెట్‌ను నిర్వహిస్తున్న విద్యార్థులు

నార్సింగి, అక్టోబర్ 29 ప్రభాతవార్త : తాజా కూరగాయలలో పిల్లల ఎదుగుదలకు అవసరమయ్యే అన్ని రకాల పోషకాలు ఉంటాయని ఎస్ఎంపి ఉన్నత పాఠశాల ఛైర్మన్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో ఉన్న ఎస్ఎంపి పాఠశాల లో విద్యార్థులకు కూరగాయల వలన కలిగే లాభాలు తెలిపేందుకు "కూరగాయల మార్కెట్"ను ఏర్పాటు చేయించారు. విద్యార్థులంతా తమ వద్ద ఉన్న కూరగాయల పేర్లు, వాటి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏ కూరగాయలో ఏ విటామిన్లు? ఏ ఎంజైమ్ లు? ఎంతెంత ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి మూలకాలు ఉంటాయో? కూడా చెప్పి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశారు. అచ్చం కూరగాయల మండీని తలపించేలా చిన్నారుల కూరగాయలు అమ్మారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా 100.శాతం మేలు చేసేవి కూరగాయలు మాత్రమేనని తెలిపారు. పిజ్జాలు, బర్గర్లు, బ్రెడ్‌లు ఇలా బేకరీలలో లభించే ఐటమ్స్‌లలో చాలా వరకు సైడ్ ఎఫెక్ట్స్‌ను కలిగించే విష పదార్థాలుంటాయన్నారు. తల్లులు తమ బిడ్డలకు ఆరోగ్యంను ఇవ్వాలంటే ఇళ్లల్లో చేసిన పదార్థాలనే పెట్టాలని, బయటి పదార్థాలకు దూరంగా ఉంచాలని సూచించారు. ఎదిగే వయసున్న పిల్లలకు వారానికి రెండు మార్లు నువ్వుల లడ్డూలు, పల్లి పట్టీలు తప్పకుండా ఇవ్వాలన్నారు. కూరగాల మార్కెట్ లో వ్యాపారులు చేసే తూకాల మోసాలపై కూడా ఉపాధ్యాయులు చిన్నారులకు అవగాహన కల్పించారని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు సామాజిక అంశాలలో కూడా చిన్నారులకు అవగాహన పెంచేందుకు తరుచూ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఫస్ట్‌క్లాస్ మార్కులు సాధించడం ఎంత ముఖ్యమో కమ్యూనికేషన్ స్కిల్స్‌ను కూడా పెంచుకోవడం అంతే ముఖ్యమని, అందుకే విద్యార్థులను ఆట,పాట,వైజ్ఞానిక ప్రదర్శనలు, నృత్యాలు, నాటికలలో అవకాశాలు కల్పించి, ప్రోత్సహిసున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చంద్రకళ, ప్రిన్సిపాల్ జేసుదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిలకలగూడలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

### సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ

సికింద్రాబాద్, అక్టోబర్ 29 ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. చిలకలగూడలోని పీఎం జన ఔషధీ, ఓపెన్ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో ఎప్లెర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెడికర్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో ఆమే పాల్గొని క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ప్రభుత్వ ఆస్పత్రులను ఏర్పాటు చేసినా సీజనల్‌గా ఉచిత మెడికర్ క్యాంపులు నిర్వహించడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఇలాంటి వైద్యశిబిరాల వల్ల అనేకసార్లు ప్రజలకు పెద్దపెద్ద రోగాలు బయటపడి, ప్రాణాలు కాపాడుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రోగంవస్తే తప్ప ఆస్పత్రులకు వెళ్ళని కొందరు ఇలాంటి శిభిరాల్లో పరీక్షలు జరిపించుకుంటారన్నారు. అప్పుడే ఆరోగ్య సమస్యలు బయటపడతాయని పేర్కొన్నారు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు ఉచితవైద్య శిభిరాలు నిర్వహిస్తున్నప్పటికి వీధివీధినా జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యాక్రమంలో గోపు రమణరెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, రమణచారి, ధర్మేంద్ర, హరిష్‌లు పాల్గొన్నారు.

## టీపిటి బకాయిలు తక్షణమే చెల్లించాలి

### కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ

కంటోన్మెంట్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా జాప్యం చేయడంతో హై కోర్టును ఆశ్రయించినట్లు కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. శనివారం బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడుతూ కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం టీపిటి, సర్వీస్ ఛార్జీల కింద 100 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోర్డుకు చెల్లించడంలో జాప్యం చేస్తున్నందు వల్ల హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. టీపిటి బకాయిల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరు కావాల్సి ఉందన్నారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా పైరవీలు చేసేందుకు బోర్డుకు వస్తున్నారని ఆరోపించారు. తమ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో మాజీ బోర్డు సభ్యులు జోక్యం చేసుకోవడం సరైంది కాదన్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనల వద్ద ఏ అర్హత కలిగి ఉన్నారో తేల్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ బోర్డు సభ్యులు అవగాహన రహితంగా పరమానంద శిష్యులవలే వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు. ఆర్మీ ఏరియాలో రోడ్ల మూసి వేతపై పగటి వేశాలు వేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్, కన్వీనర్ విజయానంద్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్

నిజాంపేట్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ పరిధిలోని సాయి అనురాగ్ కాలనీ, శ్రీరేణుక ఎల్లమ్మ కాలనీలలో శనివారం కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీలో మంజూరైన నూతన రోడ్లు, డ్రైనేజీ పనులపై కాలనీవాసులతో చర్చించి త్వరలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. అనంతరం శ్రీరేణుక ఎల్లమ్మ కాలనీ రోడ్డు నెంబర్15లో నూతనంగా మంజూరైన రోడ్లు, డ్రైనేజీ పనులను కార్పొరేటర్ పరిశీలించి త్వరలోనే అభివృద్ధి పనులను పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## క్యాథలిక్ సిమెట్రీని పరిశీలించిన అధికారులు



సికింద్రాబాద్, అక్టోబర్ 29 ప్రభాతవార్త : బన్సీ లాల్ పేట్ డివిజన్ బోయిగూడలోని క్యాథలిక్ సిమెట్రీ (గ్రేవ్ యార్డ్)ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు శనివారం అధికారులు సందర్శించారు. క్యాథలిక్ సిమెట్రీ ప్రహరిగోడ కూలిపోయిందని, చెత్తచెదారం కూడా పేరుకుపోయిందని నిర్వాహకులు జయరాజ్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి విన్నవించారు. ఇందుకు స్పందించిన మంత్రి క్యాథలిక్ సిమెట్రీ సందర్శించి సమస్యలను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. దీంతో ఈఈ సుందర్శన్, డీఈ ఆంజనేయులు జయరాజ్‌తో పాటు ఈ ప్రాంతాన్ని సందర్శించి కూలిపోయిన ప్రహారిగోడను, చెత్తకుప్పలను పరిశీలించారు. రెండు రోజులలో ప్రహారిగోడ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, ఆదివారం ఉదయం వరకు చెత్తచెదారాన్ని తొలగింపు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



వసతి గృహంలో సంచరిస్తున్న పందులు

## పాలిటెక్నిక్ వసతి గృహంలో పందులు, కుక్కలు స్వైరవిహారం

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్29 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న పాలిటెక్నిక్ కాలేజీ వసతి గృహంలోకి పందులు, కుక్కలు, పశువులు రావడంతో విద్యార్థినిలు భయాందోళనకు గురవుతున్నారని, విష జ్వరాలతో ఆసుపత్రుల్లో చేరుతున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్ ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు తమ ఆఫీస్‌లో నాలుగు గోడల మధ్యలో ఉండి పర్యవేక్షణ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థినిల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కాలేజీ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం వల్ల చదువుకునే విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, సరైన సౌకర్యాలు లేక అమ్మాయిలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వసతి గృహాల్లోకి పందులు రావడంతో పందుల వల్ల వచ్చే వ్యాధుల వల్ల అమ్మయిలు హాస్పిటల్ పాలవు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి జిల్లా అధికారుల ఆఫీసుల ముట్టడి చేపడతామని ఆయన హెచ్చరించారు.

### ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**వెల్దుర్తి, అక్టోబర్29 ప్రభాతవార్త:** కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఆదివారం బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం జరుగుతుం దని ఆలయ కమిటీ అధ్యక్షులు తలారి మల్లేశం తెలిపారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొనే వారు ఆలయ కమిటీకి రూ.1100 చెల్లించాలని, వారికి ఆలయం నుండి పూజా సామాగ్రితో పాటు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలన్నారు.

### విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహిళాశక్తి బృందం సభ్యులు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** విద్యార్థులు సమాజంలోని జరుగుతున్న అన్ని విషయాలపై అవగాహన అవసరం మహిళా శక్తి కేంద్రం సూపర్‌వైజర్లు శ్రీశైల, సంతోషలు తెలిపారు. శనివారం చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు, బాలికలకు, దివ్యాంగులు, చిన్నారుల సంరక్షణ, వృద్ధుల సంక్షేమం, సం రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఒక లక్ష్యం నిర్దేశించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర, మహిళా శక్తి కేంద్రం సభ్యులు బాలరాజు, కళశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### దళారులను నమ్మవద్దు



కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ సత్యనారాయణ

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** రైతులు దళారులను నమ్మవద్దని చందంపేట సొసైటీ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధి చందంపేట, రుద్రారం, సూరారం, ధర్పల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరిధాన్యాన్ని విక్రయించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివకుమార్, సొసైటి డైరెక్టర్ పోచాగౌడ్, రామక్రిష్ణ, సీఈవో పాషా తదితరులు పాల్గొన్నారు.

## వేములఘాట్ గ్రామ వాసులకు ప్రభుత్వ పరంగా న్యాయం చేసాం: కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాత వార్త ప్రతినిధి :** మల్లన్న సాగర్ ప్రభావిత గ్రామమైన వేములఘాట్ గ్రామ వాసులకు మిగిలిన పునరావాసం, నష్ట పరిహారం చెల్లింపు అర్‌అండ్‌అర్ కాలనీలో మౌళిక వసతుల కల్పన తదితర సమస్యలన్నిటిని చట్ట ప్రకారం పరిష్కరించి, నిర్మాణానికి సహకరించిన ప్రజలకు ప్రభుత్వ పరంగా న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమీకృత సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలసి మల్లన్న సాగర్ ముంపు గ్రామం వేములఘాట్ వాసులు నివసిస్తున్న అర్‌అండ్‌అర్ కాలనీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్మాణ సమయంలో భూమిని ఊరిని, నివాస స్థలాలను కోల్పోయి ఇంకా పెండింగ్లో ఉన్న సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. కోర్టు కేసుల వల్ల ఆగిన ప్యాకేజీల గురించి కోర్టు తీర్పు వెలువడిన తర్వాత పరిష్కరిస్తామన్నారు. రీజనల్ రింగ్ రోడ్డులో ఓపెన్ పాట్లు కోల్పోయిన వారికి వేరే ప్రదేశాల్లో ప్లాట్లు ఇస్తామని హామి ఇచ్చారు. వేములఘాట్ ఇతర గ్రామా ప్రజలలో కొంత మంది కోల్పోయిన నష్టపరిహారాన్ని , ప్లాట్ల కేటాయింపు, ఆర్అండ్అర్ ప్యాకేజి, అర్‌అండ్‌అర్ కాలనిలో పాఠశాలలు, ఆరోగ్యా కేంద్రాలు, ఇతర మౌళిక సదుపాయాలు, ఇతర సమస్యలను త్వరగా పూర్తి చేయాలన్నారు.

## మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణాధ్యక్షుడు అత్తు ఇమామ్

**సిద్దిపేట, ప్రభాత వార్త ప్రతినిధి:** మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణాధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. శనివారం మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుపల్ మున్సిపల్ నాల్గవ వార్డు ఇంచార్జీ, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణాధ్యక్షుడు అత్తు ఇమామ్ వార్డులోని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబరుస్తునా న్నరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు అభివృద్ధి చెందుతుందన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న జోడో యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందన్నారు. మునుగోడు మొదలుకుని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, మహేష్, రాజేష్, నర్సా రెడ్డి, ఫాయాజ్‌లు ఉనా న్నరు.



హైద్రాబాద్ నుంచి జోగిపేటకు సైక్లింగ్ ద్వారా చేరుకున్న హ్యాపీ హైద్రాబాద్ క్లబ్ సభ్యులు

## జోగిపేటకు చేరుకున్న హ్యాపీ హైద్రాబాద్ క్లబ్ సభ్యులు

**జోగిపేట, అక్టోబర్29, ప్రభాతవార్త:** భవిష్యత్‌లో ఐదు కిలోమీటర్ల పరిధిలోని అవసరాలకు సైకిల్‌ను వినియోగించేలా ప్రజలను చైతన్య పరచాలనే ఉద్దేశంతోనే హైదరాబాద్ నుంచి జోగిపేట క్లాక్‌టవర్ వరకు సైకిల్ రైడింగ్ నిర్వహించినట్లు హ్యాపీ హైదరాబాద్ క్లబ్ టీం లీడర్ సంతన సెల్వన్ తెలిపారు. శనివారంనాడు ఈ క్లబ్ సభ్యులు హైద్రాబాద్ నుంచి జోగిపేటకు సైకిల్ రైడింగ్ ద్వారా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వీకెండ్‌లో హైద్రాబాద్ నుంచి ఒక చోటకి సైకిల్ రైడింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఇటీవలే ఐఏఎస్ అధికారి అరవింద్‌తో కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. అనంతరం గచ్చిబౌలి, బిహెచ్ఇఎల్ ప్రాంతాలకు తిరిగి వెళ్లారు. కాగా జోగిపేట ప్రాంతానికి చెందిన క్రిష్ణచైతన్య ఈ క్లబలో ఉండటంతో జోగిపేటకు ఈ రైడింగ్ నిర్వహించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు క్రిష్ణారెడ్డి, వేణు, అలేఖ్య, శ్రీనాథ్, ముఖేష్, సుధాకర్, రామక్రిష్ణ, సంతోష్, రవి, ప్రీతు, ప్రదీప్, శ్రీకాంత్, అన్వేష్, ఉత్తర, సురేష్‌లు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పరిశీలించిన కమిషనర్



సఫాయి కార్మికులకు సూచనలిస్తున్న కమిషనర్ రవికుమార్

**జోగిపేట, అక్టోబర్29, ప్రభాతవార్త:** అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ సిబ్బంది ప్రతినిత్యం చేపడుతున్న పారిశుద్ధ్య పనులను శనివారంనాడు ఉదయం కమీషనర్ రవికుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది ఎవరెవరు ఏ ప్రాంతంలో పని చేస్తున్నారు, పారిశుద్ధ్యం పనులు సజావుగా సాగుతున్నాయాలేదా అనే విషయాలను ఆయన తనిఖీ చేశారు. జోగిపేట పట్టణంలోని ప్రధాన రహదారి ప్రాంతంలో మున్సిపల్‌కు చెందిన సఫాయి కార్మికులతో ఆయన మాట్లాడి చెత్త సేకరణకు వారికి పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్యం నిర్వహణలో ఏమాత్రం అలసత్వం వహించొద్దని, ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన వారికి సూచించారు.

## ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి నీలకంఠం

**కొల్చారం, అక్టోబర్29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎఫ్ఎల్ఎన్ (మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన)-తొలిమెట్టు కార్యక్రమ అమలు, పురోగతిపై మండల విద్యాధికారి నీలకంఠం ఆధ్వరనయంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ప్రతి నెల విద్యార్థులు అభ్యసనాభివృద్ధిపై మండల స్థాయిలో నిర్వహించి సమీక్షా సమావేశంలో పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాలు, బోధనాభ్యసన సామాగ్రి వినియోగం, పాఠ్య, పీరియడ్ ప్రణాళికలు, వ్యూహాలు, పిల్లల భాగస్వామ్యం, మాసవారీ పరీక్షా ఫలితాలపై సమీక్ష ఉంటుందని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గ్రంథాలయ పుస్తకాలను వినియోగించి పిల్లల పఠన సామర్థ్యాలను మెరుగు పరచాలని, నిర్ణీ సమయ సారిణి ప్రకారమే బోధించాలని, తల్లదండ్రుల సమావేశాలు నిర్వహించి పిల్లల ప్రగతిని ప్రదర్శింపజేయాలని మార్గనిర్దేశం చేస్తూ ప్రధానోపాధ్యాయులకు అవగాహనపరిచారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు, శ్రీనివాస్, ఆర్పీలు, సీఆర్పీలు, మండల వనరుల సిబ్బంది, మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### అంసానిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కొల్చారం, అక్టోబర్29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ ముత్యం గారి మేఘమాల సంతోష్‌కుమార్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్, సొసైటీ చైర్మన్ మన్నె రాములులు శనివారం సొసైటీ ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మన్నె శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీజలాంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

## జలాంజనేయస్వామికి వెండి తమలపాకులు బహూకరణ

**నర్సాపూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోకార్తీక మాసం మొదటి శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి పుణ్యావాచనమ్ తో పాటు ప్రత్యేక పూజలు,వెండి తమలపాకుల సమర్పణ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది, కాగా దాతలు దండెపు శెట్టి స్వరూప కుటంబ సభ్యులు వినోద్‌కుమార్, శివకుమార్ శ్రీజలాంజనేయస్వామికి వెండి తమలపాకుల హారాన్ని సమర్పించారు..ఈ పూజా కార్యక్రమాలను భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి దాతలు దండెపు శెట్టి స్వరూప కుటంబ సభ్యులు వినోద్‌కుమార్, శివకుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నత్నాయపల్లిలో కూలిన విద్యుత్ స్తంభాలు



కూలిన విద్యుత్ స్తంభాల దృశ్యం

**నర్సాపూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలో రెండు విధ్యుత్ స్తంబాలు కూలిపోయినట్లు సిపిఐ మండల కార్యదర్శి జాజాల దుర్గయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధ్యుత్ స్తంబాలు అడుగుబాగం బలహీన పడటంతో కోతులు వచ్చి విధ్యుత్ స్తంబాల పై ఊగడంతో ఈ విధ్యుత్ స్తంబాలు కూలిపోయినట్లు జాజాల దుర్గయ్య తెలిపారు. దీంతో సగం వరకు గ్రామంలో విధ్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు కరెంటు లేక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈమేరకు విధ్యుత్ అధికారులు స్పందించి నత్నాయపల్లి గ్రామంలో కూలిపోయిన స్తంబాలను సరిచేయాలని బలహీన మైన విధ్యుత్ స్తంబాల స్థలంలో కొత్తగా విధ్యుత్ స్తంబాలను ఏర్పాలు చేయాలని ఆయన కోరారు. అదేవిదంగా గ్రామంలో తాగునీటి సమస్య ఉందని దీంతో గ్రామస్తులు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. ఈమేరకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, విధ్యుత్ స్తంబాలను ఏర్పాటు చేయాలని జాజాల దుర్గయ్య తో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

### లంపిస్కిన్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

**-రైతులకు సర్పంచ్ సంధ్యారాణి సూచన**



రాంసాగర్‌లో పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

**రాయపోల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకకుండా పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని రాంసాగర్ గ్రామ సర్పంచ్ కొండారి సంధ్యారాణి గణేష్ అన్నారు.శనివారం మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పశువులకు వ్యాధి సోకకుండా గ్రామంలోని ప్రతి రైతు టీకాలు వేయించాలని అన్నారు. ఈ ఆవకాశన్ని రైతులంద రూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజిరెడ్డి, పశు వైద్యాధికారి సయ్యద్, జస్వపాల్‌సింగ్, నాయ కులు రమేష్, ఆంజనేయులు,బాలకృష్ణ, రాజు పాల్గొన్నారు.



చెరువులో చేప పిల్లలను వదుతున్న దృశ్యం

## మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

### టేక్మాల్ సర్పంచ్ సుప్రజ భాస్కర్

**టేక్మాల్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** టేక్మాల్‌లో చెరువులో చేప పిల్లలను టేక్మాల్ సర్పంచ్ సుప్రజభాస్కర్, మత్స్యశాఖ డైరెక్టర్ రజినిలు వదిలారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసిందన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపిటీల ఫోరం ఉపాధ్యక్షురాలు నిమ్మవాణీ, మాజీ ఎంపిటీసీ సిద్దయ్య, నాయకులు రాములు, బాలకృష్ణ, మత్స్యకార సోసైటీ అధ్యక్షులు గంగారాం, సాయిలు, నర్సిలు, సుధాకర్, భాగయ్య, దుర్గయ్య, రాము తదితరు లున్నారు.

## గామాల్లో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీల ఎన్నిక



నూతన కమిటీలను ఎన్నుకున్న దృశ్యం

**టేక్మాల్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో. శనివారం మండల పరిధిలోని బర్ధీపూర్, దాదాయపల్లి, శాబాద్‌తండ గ్రామాల్లో కాంగ్రెస్ నూతన కమిటీలను గ్రామ సమీక్ష సమావేశంలో ఎన్నుకున్నారు. దాదాయపల్లి అధ్యక్షులుగా సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగామహ్మద్‌బక్షీ, కార్యదర్శిగా వెంకటేశం, సంయుక్తి కార్యదర్శిగా సాయిలు, కోశాధికారిగా వడ్ల బ్రహ్మం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శిగా మల్లేశం, బర్ధీపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా మంగలి సంగమేశ్వర్, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, ప్రధానకార్యదర్శిగాయాదగిరి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కిరణ్, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, ప్రధానకార్యదర్శిగా సత్యనారాయణలను ఎన్నుకున్నారు. శాబాద్‌తండా కాంగ్రెస్ అధ్యక్షులు రమావత్ రాజు, ఉపాధ్యక్షులుగా రవీంధర్, ప్రధానకార్యదర్శిగా పరుశురాం, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నెహ్రు, ఉపాధ్యక్షులుగారాజు, ప్రధాన కార్యాదర్శి విఠల్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయాలి



ఆదర్శ పాఠశాలలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి యాదగిరి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో ఇమిడి ఉండే ప్రతిభను వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులదే అని మండల విద్యాధికారి యాదగిరి అన్నారు. శనివారం ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్య ప్రణాళికలను కలిగి ఉండాలని, విద్యార్థులకు ఆటలు,పాటలు, కథల ద్వారా అర్థమయ్యే విధంగా పాఠాలను బోధించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, సాన రాములు, యాదగిరి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పి సందిప్, సత్యనారాయణలు పాల్గొన్నారు.

దుబ్బాక/ ఫొటో 5: సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## పదిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులు

**దుబ్బాక, అక్టోబర్ 29, ప్రభాత వార్త:** దుబ్బాక పట్టణంలో ప్రభుత్వా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దుబ్బాక కీర్తి శేషులు చింత రామలక్ష్మివిశ్వనాథం సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజుల రామచంద్రం అధ్యక్షతన 2022 మేలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన వంశీ వర్ధన్ గౌడ్, సరిమల్లె చందన్‌లకు బంగారు పథకాలతో పాటుగా రూ. 5వేల నగదు బహుమతిని అందించారు. ఈ విద్యా సంవత్సరంలో చదువు కుంటున్న 347 మంది విద్యార్థులకు సేవా సమితి సహకారంతో పాటు ప్రధానోపాధ్యయుడు గాజుల రాంచంద్రం కుటుంబ సభ్యుల సహకారంతో రూ.70 వేల విలువగల టీ షర్స్‌ను శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభుదాస్, గాజుల తిరుపతి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కట్కూరి రాంచంద్రం, వైస్ ఛైర్మన్ పుట్ట లతా నర్సింలు, పాఠశాల ఉపాధ్యాయుడు బాలకిషన్, రామేష్, బాలయ్య, సరస్వతి, ఉపాధ్యావులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గురుకుల మహోత్తర కార్యక్రమం పోస్టర్ విడుదల

**సిద్దిపేట, ప్రభాత వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ గురుకుల కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరు వ్యాధుల బారిన పడకుండా ఉండే విధంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మన పాఠశాల ప్రాంగణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి రోనాల్డ్ రోస్( సెప్టెంబర్ 5-11) స్వచ్ఛ గురుకుల అనే మహోత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు. శనివారం సిద్దిపేట కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ చేతుల మీదుగా పోస్టర్‌ని విడుతల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశుభ్రత, తరగతి గదుల శుభ్రత, విద్యార్థుల వసతి గృహము పరిశుభ్రత, వాష్ రూంలు, ప్రయోగశాలలు, క్రీడా మైదానం, విద్యుత్ దీపాలు, పరికరాలు, ఇతర సామాగ్రి, నీటి కులాయిలు, ట్యాంక్‌లు వంటివి శుభ్రం చేసుకోలి, చెట్ల మధ్యలో ఉన్న కలుపు మొక్కలను తీసి వేయలి. స్వచ్ఛ గురుకులంలో భాగంగా మెదక్ ఈస్ట్ రీజనల్ సిద్దిపేట జిల్లాలో గల 17 విద్యాలయాల యందు నిర్వహి ంచిన పోటీల్లో తెల ంగాణ సాంఘిక సం క్షేమ గురుకుల పాఠశాల కళాశాల తొగుటకు మొదటి నగదు బహుమతి రూ. 20 వేలు కాగా, రెండవ బహుమతి రూ. 15 వేలు మిట్టపల్లి పాఠశాలకు, తృతీయ నగదు బహుమతి రూ. 10 వేలు చేర్యాల మహిళ డిగ్రీ కళాశాలకు ఇట్టి నగదు రివార్డును, మేమొంటోను సిద్దిపేట కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయ అధికారిని నిర్మల, ఏఆర్‌సీఓ వాసుదేవా రెడ్డి పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం

**దుబ్బాక, అక్టోబర్ 29, ప్రభాత వార్త:** దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మజీపేట 9 వార్డులో పరిశుద్ధ కార్మికుడు ఎర్రబాగి చంద్రయ్య శుక్రవారం రోజున సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డిలు కలసి శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కో ఆప్షన్ సభ్యులు పెంటమ్మ, కాస్త కనకయ్య, దుబ్బ రాజయ్య, రంజిత్, తదితరులు ఉన్నారు.

### నాచగిరి క్షేత్రంలో కార్తీకమాసం సందడి

**వర్గల్, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి దేవాలయంలో కార్తీకమాసం ప్రారంభం కావడంతో భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి సత్యనారాయణస్వామి వ్రతాలు భారీగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఈఓ కట్ట సుధాకర్‌రెడ్డి, కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయంలో 50 మంది జంటలు సత్యనారాయణ వ్రతం చేసుకోగా ఏడు జంటలు స్వామివారి కళ్యాణం, ఐదు జంటలు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది సుధాకర్‌గౌడ్, నరేందర్, నర్సింలు, ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that Smt. PEDDAKARI KAMALAMMA W/o. PEDDAKARI BHOODHAIAH, aged about 55 years, Occ: House Wife, R/o. H. No. 2-62, Malkapur Village, Toopran Mandal, Medak District, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Smt. PEDDAKARI KAMALAMMA and no claim or no objection of any kind thereafter will be entertained. **SCHEDULE OF THE PROPERTY**: All that the Open Place G.P. House No. 3-14, (PTIN/Assessment No. 320701100227) admeasuring the area of 236.21 Sq. yds., or equal to 197.49 mts., Situated at Malkapur Residential area, Block No.3, Malkapur Village, Toopran Mandal, Medak District, with in the limits of G.P. Malkapur, M.PP. Toopran, Z.P.P. Medak, Regn. Sub-Dist: Toopran and Regn. Dist: Medak at Sangareddy, Telangana State and bounded by NORTH : Road, SOUTH : House of Pallepati Mahendar, EAST : Open Place of Peddakari Kistaiah, WEST : House of Peddakari Devaiah.

Sd/- (P.Srinivasa Rao)
Advocate
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell:9346666438.

**PUBLIC NOTICE**

The General public hereby informed that Sri. CHEVITI PEDDA NARSIMHULU S/o. Sri. CHEVITI BALAIAH, aged About 49 years, Occ: Agriculture, R/o. H. No. 7-97, Dammakkapalli Village, Ghanpur Mandal, Medak, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to Sri. CHEVITI PEDDA NARSIMHULU and no claim or no objection of any kind thereafter will be entertained. **SCHEDULE OF THE PROPERTY :** All that the Plot No. 29, admeasuring 130 Sq. yds., or equivalent to 108.69 Sq. mts., in forming part of Survey Nos. 368, 367/2, 368/Lu, Situated at Residential area, Block No. 13 "Aritha's Golden Park", Toopran Village, Toopran Mandal, Medak District, Regn. Sub-Dist: Toopran, Regn. Dist: Medak (at Sangareddy), Municipality Toopran, M.P.P. Toopran, Z.P.P. Medak, Telangana State and bounded by:_NORTH : Plot No. 28, SOUTH : Neighbours Plot, EAST : 30 Feet Wide Road, WEST : Plot No.12.

Sd/- (P.Srinivasa Rao)
Advocate
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell:9346666438.

**PUBLIC NOTICE**

The general public hereby informed **ANKAM INDU MAHA LAKSHMI W/O. A.MADHAV SHIV RAM PRASAD,** aged about 38 years, Occ. House Wife, R/o. Flat No.201, Castle Town Apartment, ASR Raju Nagar, Opp: JPN Nagar, Miyapur, Hyderabad has approached the Shriram City Union Finance Ltd., Miyapur Branch, Hyderabad by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **ANKAM INDU MAHA LAKSHMI W/O. A.MADHAV SHIV RAM PRASAD,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot bearing No.141, admeasuring an extent of 165Sq.Yds., in Sy.Nos.216/LUU2, 222/A3, 223/E2, 224/E2, 222/E2, 223/EE, 224/EE, 215/E1/1, 215/E1/2, 215/E1/3, 215/E1, 215/E1/5, 222/AA2, 222/A2, 223/E1/1, 224/E1/2, 219/A, 219/AA, 216/E1/1/2, 222/AA1, 221, 221 & 217/E, not covered any Block and Ward Layout Named as **"BROWN VALLEY PHASE-II"**, Situated at Mallepally Village & G.P., Kondapur Mandal, Sangareddy District., and bounded by: **NORTH :** 33' Wide Road. **SOUTH :** Plot No.140. **EAST :** 33' Wide Road. **WEST :** Plot No.142.

Sd/-R.VENKATESHWAR RAO
Advocate
#5-3-29, RamalayamTemple, Kukatpally, Hyderabad-500072.
Cell: 9391093566, 8519985749.
Email Id: venkateshwarraoadv@gmail.com



మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షులు సురేశ్‌కుమార్ శెట్కార్

## భాతర్ జోడో యాత్రకు తరలిరావాలి

**-టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్**

**నాగల్‌గిద్ద, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎంపి, టిపిసిసి ఉపాధ్యక్షు లు సురేష్‌కుమార్ శెట్కార్ సూచించారు. శనివారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సురేష్ శెట్కార్ మాట్లాడుతూ భారత దేశ సమైఖ్యతను కాంక్షిస్తూ రాహుల్ గాంధీ జోడో యాత్రను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్రను విజయ వంతం చేయాల్సి న అవసరం అందరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు శంకరయ్యస్వామి, జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యులు రషీద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, మాజీ జడ్పీటిసి సభ్యులు రూప్‌సింగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానం పెంచుకోవాలి

**ఆగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ బాధ్యులు**





విద్యార్థులకు సైన్స్ సంబంధిత పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, అక్టోబరు 29, ప్రభాతవార్త:** విద్యార్థులు సైన్స్‌లో పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, అందుకు అగస్త్య ఫౌండేషన్ తన వంతుగా సహకారం అందిస్తుందని ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్, దిగంబర్, రవళిలు సూచించారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాలలో ఆగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రంకు సంబంధించిన ఆక్టి-లెర్న్ పుస్తకాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, ఉపాధ్యాయులు వెంకటేశం, రమేష్ చౌదరి, వీరేశం, స్వామి, నరేందర్, శశికుమార్‌రెడ్డి, నాగరాజు, మధు, యశోధ, బోరంచా నాగరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఛట్ పూజల కోసం చెరుకు గడల పంపిణీ

**-టిఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి**



పూజల కోసం భక్తులకు చెరుకు గడలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరువు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఉత్తర భారతీయులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే ఛట్ పూజ కార్యక్రమాలను పురస్కరించుకుని భక్తులకు శనివారం టిఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి చెరుకు గడలను పంపిణి చేశారు. మండలంలోని ఇస్నాపూర్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్‌చెరువుకు వలస వచ్చి జీవిస్తున్న ఉత్తర భారతీయులకు చెరుకు గడలను అందచేశారు. ఈ సందర్భంగా గూడెం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విభిన్న సంస్కృతులకు నిలయంగా మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరువు నియోజకవర్గంలోఅన్ని వర్గాల ప్రజలు ఉన్నారని, వారి అభివృద్ధికి స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తన వంతు సహకారం అందిస్తూ వస్తున్నారన్నారు. ఛట్ పూజల కోసం చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్‌గౌడ్

**అమీన్‌పూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** దీపావళి పండుగ సందర్భంగా అమీన్‌పూర్ గ్రామంలో శనివారం యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆరాధ్యంగా నిర్వహించిన సదర్ సమ్మేళనంలో దున్నపోతు లను అందంగా అలంకరించి వాటితో విన్యాసాలు చేయించడం అందరి ని ఆకట్టుకున్నాయి. ఈ సదర్ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్‌ను నిర్వాహకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ మున్నా, నాయకులు శశిధర్‌రెడ్డి, సుధాకర్, ప్రకాష్, రవీందర్, సత్యనా రాయణ, మన్నె రవీందర్, రమేష్, మహేష్, నరసింహ, దశరథ్, నరసింహ, లక్ష్మణ్, అశోక్, రత్నాకర్, నందు, అశోక్, కిట్టు, అరవింద్, యూత్ కాంగ్రెస్ నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### మై షాప్‌మైయాడ్ ప్రచారం ప్రారంభం

మై షాప్‌మైయాడ్ పేరుతో తన కొత్త మరియు ప్రసిద్ధిగల మార్కెటింగ్ ప్రచారాన్ని ప్రారంభించినట్లు భారతదేశంలోని ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీలలో ఇకటైన భారత్‌పే ఇంటీవల ప్రకటించింది. భారతదేశంలోని పిన్‌టెక్ పరిశ్రమలో ఈ మొదటి సారి ప్రచారం భారత్‌పే యొక్క మిలియన్ల మంది ఆఫ్‌లైన్ వ్యాపారాలకు వారి స్వంత వీడియో ప్రకనను రూపొదించడానికి అవకాశాన్ని అందిస్తుంది. భారత తరాస్థాయి క్రికెటర్లు రోహిత్ శర్మ లేదా కెల్ రాహుల్ ఉన్నారు. వ్యాపారులు తమ స్వీయ దుకాణాలు కోసం బహుళ భాషల్లో అనుకూలీకరించిన ప్రకటనలను సృష్టించ వచ్చు. భారత్‌పే ప్రధాన మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీపార్ధ జ్యోషి ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మై షాప్ మైయాడ్ ప్రచారాన్ని ప్రారంభించడాన్ని ప్రకటించడానికి మే ఎంతో సంతోషిస్తున్నాము.

# భారత్ జోడోయాత్రను విజయవంతం చేద్దాం

## పిసిసి ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్ పిలుపు

**సంగారెడ్డి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** కంగ్టి గ్రామంలో శనివారం నాడు కాంగ్రెస్ కార్య కర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పిసిసి ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్, మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపడుతన్న భారత్ జోడోయాత్రను విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్త, నాయకులు, యువకులు ఈ పాదయాత్రలో తప్పకుండా పాల్గొనాలని సూచించారు. అదే విధంగా మన నియోజకవర్గంలో పాదయాత్ర చేయడం ఎంతో సంతోషకరమని కార్యకర్తలు సూచిం చారు. అలాగే ప్రతి గ్రామం నుండి పాల్గొనే యువత ఉదయం పూట రాహుల్ గాంధీతో నడిచే వారి పేర్లను నమోదు చేసుకొని పాస్ తీసుకోవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు. కేంద్ర ప్రభుత్వం మతాల పిచ్చితో దేశాన్ని సర్వనాశనం చేస్తుందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం కులాల పేరుతో బంధు ను ప్రకటిస్తుందని, ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజ్యాంగ అదినేత ప్రజాస్వామ్య పరిపాలన సాగించాలన్నారు. ఓట్లు ఉన్నప్పుడు పథకం గుర్తుకోస్తున్నదని, ఒక వైపు ధరలు అకాశాన్ని అంటాయని, ఇంటికి ఒక ఉద్యోగం ఏమైందని, అలాగే బీజేపీ ప్రభుత్వం సంవత్సరంలో 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామ న్నాయి ఏమైయ్యాయని, కేవలం అంబాని, ఆదానిలకు పోషించే ప్రభుత్వా లని, బ్యాంక్ నుండి తీసుకున్న 12 లక్షలా 50 వేల కోట్లను మాపి చేయడం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రాకేశ్ షెట్కర్, సాగర్ శెట్కార్, పిఏసిఎస్ చైర్మన్ మారుతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగనాథ్ సార్, కొంటె బసప్ప, రాజు పటేల్, రాజు పటేల్ (ఇంకెమూరి), అనిల్ పాటిల్, చెన్న బసప్ప, విఠల్, మాజీ ఎంపీటీసీ గంగారం, జీవన్, సర్పంచ్ అంజలిగోపాల్, పాండు, కృష్ణముదిరాజ్, చందర్‌రెడ్డి, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, భూమారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మురళి పాటిల్, మారుతీరావు, వీరన్న, పిఏసిఎస్ డైరెక్టర్ వైద్యనాథ్ పాటిల్, పిఏసిఎస్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీబాయిలాలప్పమారుతి, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్



టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## చౌటుప్పల్‌లో టిఆర్ఎస్ అభ్యర్థితో భారీ ర్యాలీ

**పటాన్‌చెరువు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడు శాసన సభ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుఏంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయమని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని చౌటుప్పల్‌లో అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డితో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. టిఆర్ఎస్ ర్యాలీకి ప్రజలు ఘనస్వాగతం పలికినట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి వివరించారు. మునుగోడు అభివృద్ధి కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వమే చేస్తుందని గుర్తు చేశారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల అభివృద్ధిలో దూసుకుపోతోందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీలో శాసన సభ తలుపులు తట్టేలా నియోజకవర్గ ప్రజలు ఓట్లతో ఆశీర్వదించాలని వినతి చేశారు. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి డబ్బులు పంచి ఓట్లు పొంది విజయం సాధిస్తానన్న భ్రమలో ఉన్నారని, ప్రజలు అభివృద్ధికి ఓటు వేస్తారని గుర్తు చేశారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్

**ఝరాసంగం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలోని పాఠశాలను గ్రామ సర్పంచ్ ఓం ప్రకాశ్ శనివారం పరిశీలించారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్నం పథకం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు విషయాలపై ఆరా తీశారు. విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

## తుమ్నూర్‌లో ప్రపంచ పొదుపు దినోత్సవ ర్యాలీ





తుమ్నూర్‌లో ప్రపంచ పొదుపు ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం

**మనూర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని తుమ్నూర్ గ్రామంలో శనివారం ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలో అక్టోబరు 30న జరుపుకునే ప్రపంచ పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ జిమ్‌ను సర్పంచ్ సత్యమ్మ, ఎపిజివిబి మనూర్ బ్యాంక్ మేనేజర్ రాఘవేంద్రరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పొదుపు పథకాలపై, భీమా గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని సంస్థ తరపున 3 చెత్త డబ్బాలు, ఒక గడ్డి కోసే యంత్రంను, పారిశుధ్య కార్మికులకు కిట్లను అందచేశారు. కార్యక్రమంలో మనూర్ పోస్టుమ్యాన్ మహేష్, భవిష్య భారత్ ప్రాజెక్టు మేనేజర్ వినయ్, బ్యాంక్ మిత్ర విఠల్, ఎస్‌బిఐ సిఎస్‌సి బాధ్యులు అబ్దుల్ సమి పాల్గొన్నారు.

## రూమ్ టు రీడ్ గ్రంథాలయం ప్రారంభం



పాఠశాలలో రూమ్ టు రీడ్ గ్రంథాలయ దృశ్యం

**సదాశివపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** సదాశివపేట మండలంలోని మాచిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం రూమ్ టు రీడ్ గ్రంథాలయాన్ని మండల విద్యాధికారి అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూమ్ టు రీడ్ స్వచ్చంద సంస్థ వారు సదాశివపేట మండలంలో అధిక విద్యార్థులు ఉన్న 12పాఠశాలల్లో రూమ్ టు రీడ్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి పాఠశాలకు సుమారు 800 గ్రంథాలు అందజేశారన్నారు. ప్రతి విద్యార్థికి ఒక క్యాలండర్, పసిడి పలుకులు-2, అభ్యాస దీపికను అందజేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న తొలిమెట్టు కార్యక్రమానికి ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రూమ్ టూ రీడ్ స్వచ్చంద సంస్థ వారికి మండల విద్యాధికారి అంజయ్య అభినందించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల తిమ్మనగూడ పాఠశాలను అకస్మీకంగా సందర్శించి ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రీడ్ టు రూమ్ నిర్వహకులు ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు లింగం, ఉపాధ్యాయులు, ఆర్పీలు రాజేశ్వర్, నాగేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సినిమాటిక్ దినోత్సవం

**పటాన్‌చెరువు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం సినిమాటిక్ దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. భారతీయ సినిమా, ఫ్యాషన్ పోకడలపై దాని ప్రభావాన్ని ప్రతిబింబించేలా వస్త్రనోవా ఏర్పాటు చేశారు. చలనచిత్ర ప్రేమికుల మనస్సులకు ఇష్టమైన పాత్రను ధరించడం, అభినయించడం, తిరిగి సృష్టించిన దృశ్యాలనూ ఆస్వాధించడం, ప్రణాళిక బద్ధమైన సాంస్కృతికకార్యక్రమాలను సైతం జతచేసి విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేయడం దాదాపు ఆయా అంశాలన్నింటిలో గీతం విద్యార్థులు కృతజ్ఞత పడిఉంటారన్నారు. గీతం విద్యార్థులతో కలిసి అత్యధిక మంది కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, గీతం బాధ్యులు పాల్గొన్నారు.





కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాణిక్

## రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేస్తున్న బీజేపీ

**సంగారెడ్డి , అక్టోబర్ 29, ప్రభాతవార్త:** దళితుల హక్కుల సాధన కోసం దేశవ్యాప్త ఐద్య ఉద్యమం నిర్వహిస్తామని, రాజ్యాంగ సంస్థలను కేంద్ర బిజెపి ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని అందుకు నిరసనగా నవంబర్ 5న ఢిల్లీలో జాతీయ సదస్సు దళిత్ సోషల్ ముక్తిమంచ్ (డిఎస్ఎంఎం) అఖిలభారత వ్యవసా య కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యూయు) ఆధ్వర్యంలో జరుగుతుందని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. శనివారం నాడు సంగారెడ్డిలో జరిగిన కెవిపిఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ లౌకిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయడం ప్రజాస్వామ్యంను అపహాస్యం చేయడం వంటి అనేక చర్యలు బిజెపి పరిపాలన కొనసాగుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం భావోద్వేగాలను రెచ్చగొట్టడం ఉన్మాద చర్యలకు ఉసిగొల్పడం వంటి దారుణాలు చేస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు దాస్, దత్తు, కార్యకర్తలు ఎల్లయ్య, సాయిలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడోయాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ



భారత్ జోడోయాత్ర గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న మద్ది వీరారెడ్డి

**సంగారెడ్డి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** దేశనేత రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడోయాత్రను సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గంలో అక్టోబర్ 2న ప్రారంభం అవుతున్న సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం రోజున గోడపత్రికను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి, ఉమ్మడి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మద్దతుగా ఉమ్మడి మండల నుంచి సుమారు లక్ష మందితో భారీ ఎత్తున అక్టోబర్ అన్న జరగబోయే జోడయాత్రలో పాల్గొంటామని అన్నారు. కార్యకర్తలు, నాయకుల అందరి సహకారంతో ప్రతి గ్రామం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు పుట్టనర్సింగరావు, దోమడుగు ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు మద్ది ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు పడమటి మహిపాల్‌రెడ్డి, నల్లవల్లి మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, కిరణ్ కుమార్, సాయి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ విద్రోహులను అడ్డుకునేందుకు కార్డన్ సెర్చ్



ఫయాజ్ నగర్‌లో కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న డిఎస్‌పి రఘు

**జహీరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సంఘ విద్రోహుల ఆటలు కట్టించేందుకే కర్డెన్ సెర్చ్‌లు నిర్వహిస్తూ ఉంటామని జహీరాబాద్ డిఎస్‌పి రఘు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఫయాజ్ నగర్ కాలనీలో ఉదయం కర్డెన్ సెర్చ్ నిర్వహించారు. గుర్తింపు లేని వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు డిఎస్‌పి పలు సూచనలు చేశారు. అపరిచిత వ్యక్తులు కాలనీలోకి ప్రవేశిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. లాటరీ తగలిందని, నగదు అందుకునేందుకు బ్యాంక్ వివరాలు తెలపాలని, ఉద్యోగాలు కల్పిస్తామని, రుణాలు ఇప్పస్తామని లాంటి మాయమాటలు చెప్పే ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి పరిస్థితిలోనే తమ బ్యాంక్ వివరాలను ఫోన్‌లో పంచుకోరాదని సూచించారు. జహీరాబాద్ పట్టణ సిఐ తోట భూపతి, పట్టణ ఎస్ఐ శ్రీకాంత్, రూరల్ ఎస్ఐ పరమేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రండి వేలాది మంది భారత్ జోడో యాత్రలో పాల్గొందాం

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్‌గౌడ్**

**అమీన్‌పూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** తెలంగాణలో కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వచ్చే నెల 2వ తేదీన పటాన్‌చెరు నియోజకవర్గానికి చేరనున్న సందర్భంగా మాజీ కార్పోరేటర్ సపాన నివాసంలో పటాన్‌చెరు పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్తలు తప్పకుండా పాల్గొనాలని కోరారు. పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సామయ్య, మాజీ సర్పంచ్ జయమ్మ, సంజీవరెడ్డి, చిన్న ముదిరాజ్, రాజశేఖర్, యువరాజ్, తోషిబా, సంజీవ, జహంగీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్



సూర్య భగవాన్ ఆలయానికి లైటింగ్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## సూర్యభగవాన్ ఆలయానికి లైటింగ్

**జిన్నారం, అక్టోబరు, ప్రభాతవార్త:** ఛట్ పూజలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బొల్లారం మున్సిపల్ పరిధిలోని సూర్య భగవాన్ ఆలయానికి విద్యుత్ కాంతులు విరజిమ్మేలా విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. ఛట్ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశాలు ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్‌రెడ్డి తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాల పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలరర్ సంధ్య జైపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## చెరువులో చేపపిల్లలు వదిలిన సర్పంచ్

**ఝరాసంగం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని చిల్లేపల్లి చెరువులో శనివారం గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ సత్యనారాయణరెడ్డి చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. గ్రామంలో ఇటీవల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతన కమిటి ఆధ్వర్యంలో చేపల పెంపకం కోసం కృషి చేయాలని కమిటి బాధ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శకుంతలమ్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయితీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## తపస్ అధ్యక్షులుగా సిద్ధయ్య

**పాపన్నపేట, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల శాఖ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. మండల కార్యవర్గ సమావేశాన్ని శనివారం లక్ష్మీనగర్‌లోఏని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. సంఘం అధ్యక్షులుగా సిద్ధయ్య, ప్రధాన కార్యదర్శిగా నరేందర్, ఉపాధ్యక్షులుగా శ్రీహరి, మల్లేశం, నరేందర్, కార్యదర్శిగా మల్లేశం, దుర్గాప్రసాద్, రమేష్, చంద్రశేఖర్, కోశాధికారిగా బిక్షపతి, మహిళా విభాగం సభ్యు లుగా శ్రావణి, సరితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు, బాధ్యులు బడ్జి ఎల్లం, మార్గం రాజు, రాజశేఖర్, కనకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు తరలివెళదాం

**-మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్**



కార్యకర్తలకు సూచనలు చేస్తున్న సురేశ్‌కుమార్ శెట్కార్

**మనూర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** భారత దేశ సమైఖ్యత కోసం రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో పాదయాత్రకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని మాజీ ఎంపి, టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన మనూర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులురాఘవచారిల అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో భారత్ జోడో పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ కులమేదైనా, మతమేదైనా అందరం భారతీయులమే అన్నారు. భారత్ జోడో యాత్రకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి పాదయాత్రను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు రషీద్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, నాగిశెట్టి, నాయకులు బోరంచ నారాయణ, నిరంజన్, మల్లికార్జున్‌పాటిల్, లింగప్పపాటిల్, పండరిరావు, సంగారెడ్డి, విద్యాసాగర్, పాషా, సాగర్, నర్సింహారెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉమాకాంత్, రఘురాం పాటిల్, శేరేసంగన్న, గంగయ్యస్వామి, సుబ్బన్న, రవి గౌడ్, భగనత్, శంకరప్ప, పండరిరావు, గౌస్, ఆసం, తిరుపతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**టీపీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి**

**సిర్గాపూర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వచ్చే నెల 6వ తేదిన నారాయణఖేడ్ నియోజకవర్గంలోకి న రానున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. శనివారం సిర్గాపూర్ మండల పరిదిలోని కడ్పల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తూ ప్రజల సమస్యల గురించి పట్టించుకోవడం లేదన్నారు. గతంలో ఇందిరా గాంధీ మెదక్ జిల్లా నుంచి ప్రతి నిత్యం వహించగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో గెలిపించిన ఘనత ఉందన్నారు. బీద బడుగు బలహీనవర్గాల కొరకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ పండరిపటేల్, మాజీ ఎంపీటీసీ జైరాజ్, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, మహేశ్వర్‌సేట్, .జలీల్, అశోక్‌రెడ్డి పీఏసీఎస్ చైర్మన్ , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దారం శంకర్‌సేట్, ప్రభాకర్‌రెడ్డి, ప్రకాష్‌పాటిల్, కృష్ణ, ఎస్సీసెల్ అధ్యక్షులు సాయిలు, శ్రీకాంత్, సచిన్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులకు సిద్ధ కావాలి

**ఐకెపి చైర్మన్ దీపన్విత చటోపాధ్యాయ**

వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు వాతావరణ మార్పులవల్ల కలిగే ప్రపంచ అంతరాయాలకు ప్రతిస్పందించడానికి ఇన్నోవేషన్ ప్లేయర్‌లు మరింత చురుగ్గా ఉండాలని ఐకేపీ చైర్మన్, సీఈవో దీవన్విత చటోపాధ్యాయ తెలిపారు. ఐకేపీ నాలెడ్జ్ పార్క్ తన 16వ ఫ్లాగ్‌షిప్ ఇంటర్నేషనల్ నాలెడ్జ్ మిలీనియం కాన్ఫరేన్స్,ఐకేఎంసీ 2022 ద్వారా తన 22 సంవత్సరా ప్రయాణాన్ని శని, ఆదివారాల్లో హెచ్ఐసీసీలో జరుపుకుంటుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహమ్మారి, వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థ సమాజంపై వాటి ప్రభావం నాటి నిర్మాణాలు రేపటి అవసరాలకు అత్యంత ప్రభావవంతంగా ఉండకపోవచ్చన్నారు. ఈ మార్పులను స్వీకరించడానికి భారతదేశం ఎలా సిద్ధంగా ఉండాల న్నారు. ఐకేపీ వంటి పర్యావరణ వ్యవస్థను ఎనేబుల్ చేసే తదుపరి తరం ఆవిష్కరణ సాధనాలు, ఉత్పత్తులు ఏమిటి? అనే అంశాలపై ఈ కాన్ఫరేన్స్ మూడు ఫోకస్డ్ ట్రాక్‌లలో కీలక ప్రసంగాలు,ప్యానెల్ చర్చలు, రౌండ్ టేబుల్ సమావేశాలు,వర్క్‌షాప్‌ల ద్వారా ఈ సమస్యలలో కొన్నింటిపై చర్చస్తుందని పేర్కొన్నారు.